నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 11 2025
suryachitramagazine@gmail.com







# బాబులు బిజీనా...?

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025




టాలీవుడ్‌లో చిన్న హీరోలు నాగశౌర్య, కార్తికేయ, అశ్విన్‌బాబు, అల్లుశిరీష్, విశ్వక్‌సేన్, అడవిశేషు, అఖిల్, వైష్ణవ్‌తేజ్, బెల్లంకొండశ్రీనివాస, శర్వానంద్, రామ్‌పోతినేని వంటి హీరోలు ఈ మధ్య కాలంలో పెద్దగా తెరపై కనిపించడం లేదు. ఒరకంగా చెప్పాలంటే తెరమరుగయ్యారనే చెప్పాలి. కానీ కొత్త దర్శకులకు మాత్రం అవకాశాలు ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైన దర్శకుడు కథ చెపుదామని వీళ్ళకు ఫోన్ చేసినా మేము చాలా బిజీ అన్నట్లుగా ఉంటుంది వీళ్ళ వైఖరి. మరి హీరోలే అలా చెబుతారా లేక వీళ్ళ మేనేజర్లు అలామేనేజ్ చేస్తారా వీళ్ళు బిజీ.. బిజీ అంటూ మార్కెట్‌లో వీళ్ళ వాల్యూ పెంచడం కోసం అలా చెబుతారా.. లేక కొత్త దర్శకులతో పని చేయాలంటే భయపడతారా అన్న విషయం తెలియడం లేదు.

# బాబులు బిజీనా...?

ఇకపోతే కొత్త దర్శకులకు అవకాశాలు ఇవ్వకపోవడానికి ప్రధాన కారణం వాణిజ్య ఒత్తిళ్లు, రిస్క్ తీసుకోవడానికి భయం. ఈ హీరోలు తమ కెరీర్‌ను స్థిరపరచుకోవడానికి ఆల్రెడీ సక్సెస్‌రేట్‌లో ఉన్న డైరెక్టర్లతో పనిచేయడానికి ఆసక్తి చూపిస్తారు. కొత్త దర్శకులతో పనిచేయడం వల్ల సినిమా విఫలమైతే మార్కెట్‌లో వారి స్థానం దెబ్బతినే అవకాశం ఉంది. అదనంగా, నిర్మాతలు కూడా భారీ బడ్జెట్‌లతో కొత్తవారిపై పెట్టుబడి పెట్టడానికి సంశయిస్తారు. ప్రముఖ బ్యానర్‌లు కొత్త దర్శకులకు అవకాశాలిచ్చినప్పటికీ, చిన్న హీరోలు సురక్షిత మార్గాన్ని ఎంచుకోవడానికి ఎక్కువగా మొగ్గ చూపుతుంటారు. ఇక సీనియర్ హీరోలంటే నాగార్జున, చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, మహేష్, ప్రభాస్ లాంటి హీరోలయితే వారు కెరియర్‌లో ఎన్నో సక్సెస్‌లు చూసి ఉంటారు. కాబట్టి ఎప్పుడన్నా ఒక ఫ్లాప్ వారి ఖాతాలో పడడం పెద్దగా ఇబ్బంది అనిపించదు.

ఇకపోతే పైన ఉన్న ఈ చిన్న హీరోలు వారి ప్రాజెక్టులు, వారి బిజీ స్టేటస్ గురించి తెలుసుకుందాం... నాగశౌర్య: ప్రస్తుతం నాగశౌర్య ఒక్క కొత్త ప్రాజెక్టులో కూడా ఆయన బిజీగా ఉన్నట్లు సమాచారం లేదు. ఆయన చివరి చిత్రం "రంగబలి" (2023) యావరేజ్ టాక్ తెచ్చుకుంది. కొత్త ప్రాజెక్టుల గురించి అధికారిక ప్రకటనలు రాలేదు, కానీ ఆయన స్క్రిప్ట్‌లు వినడంలో బిజీగా ఉన్నట్లు తన మేనేజర్లు చెబుతున్నట్లు సమాచారం.

కార్తికేయ: కార్తికేయ గుమ్మకొండ "బెదురులంక 2012" తర్వాత కొత్త చిత్రాల గురించి స్పష్టమైన అప్‌డేట్స్ లేవు. ఆయన ఎంపిక చేసే స్క్రిప్ట్‌లు జాగ్రత్తగా ఉంటాయి. ఆచి తూచి స్క్రిప్ట్‌లను సెలెక్ట్ చేస్తూ ఉంటారు కార్తికేయ. కానీ ప్రస్తుతం బిజీగా లేనట్లు కనిపిస్తోంది.





అశ్విన్ బాబు: అశ్విన్ బాబు "శివం భజే" 2024 తర్వాత కొత్త ప్రాజెక్టుల గురించి సమాచారం పరిమితం. ఆయన సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటాడు, కానీ బిజీగా ఉన్నట్లు స్పష్టమైన వార్తలు లేవు.

అల్లు శిరీష్: అల్లు శిరీష్ "బడ్డీ" 2024 తర్వాత కొత్త చిత్రం గురించి అధికారిక ప్రకటనలు రాలేదు. ఆయన ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కారణంగా అవకాశాలు వస్తున్నాయి, కానీ ప్రస్తుతం బిజీగా లేనట్లు తెలుస్తోంది.

విశ్వక్ సేన్: విశ్వక్ సేన్ "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" 2024 తర్వాత "మెకానిక్ రాకీ"లో నటిస్తున్నాడు. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది, ఆయన బిజీగా ఉన్నాడు. మరో చిత్రం గురించి కూడా చర్చలు జరుగుతున్నాయని సమాచారం.

అడవి శేషు: అడవి శేషు "మా నాన్న సూపర్‌హీరో" 2024 తర్వాత కొత్త ప్రాజెక్టుల గురించి సమాచారం అందుబాటులో లేదు. ఆయన సాధారణంగా స్క్రిప్ట్ ఎంపికలో జాగ్రత్తగా ఉంటాడు, ప్రస్తుతం మాత్రం బీజల లేనట్లే సమాచారం.

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025




2వపేజీ తరువాయి...

అఖిల్ అక్కినేని: అఖిల్ "గ్యామర్" అనే చిత్రంలో నటిస్తున్నాడు, ఇది రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో ఆయన బిజీగా ఉన్నారు, ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.

వైష్ణవ్ తేజ్: వైష్ణవ్ తేజ్ "సుబ్బరాయుడి పెళ్ళాం ఒక లైలా కోసం" అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది, మరియు ఆయన బిజీగా ఉన్నాడు.

బెల్లంకొండ శ్రీనివాస్: బెల్లంకొండ శ్రీనివాస్ "ఛత్రపతి" 2023 రీమేక్ తర్వాత కొత్త ప్రాజెక్టుల గురించి స్పష్టమైన అప్‌డేట్స్ లేవు. వి.వి.వినాయక్‌తో ఒక చిత్రం కోసం చర్చలు జరిగాయి, కానీ అది ఫైనలైజ్ కాలేదు. ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

శర్వానంద్: శర్వానంద్ ''మనమే'' 2024 తర్వాత కొత్త చిత్రం గురించి అధికారిక ప్రకటనలు రాలేదు. ఆయన స్క్రిప్ట్‌లు వినడంలో బిజీగా ఉండవచ్చు, కానీ షూటింగ్‌లో బిజీగా లేనట్లు కనిపిస్తోంది.

రామ్ పోతినేని: రామ్ పోతినేని ప్రస్తుతం "ఆంధ్రా కింగ్ తాలూకా" చిత్రంలో పి. మహేష్ బాబు దర్శకత్వంలో నటిస్తున్నారు, మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మరో చిత్రం శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రి బ్యానర్‌లో రూపొందనుందని సమాచారం. ఆయన బిజీగా ఉన్నారు.

**కార్తికేయ: కార్తికేయ గుమ్మకొండ "బెదురులంక 2012" తర్వాత కొత్త చిత్రాల గురించి స్పష్టమైన అప్‌డేట్స్ లేవు. ఆయన ఎంపిక చేసే స్క్రిప్ట్‌లు జాగ్రత్తగా ఉంటాయి. ఆచి తూచి స్క్రీప్ట్‌లను సెలెక్ట్ చేస్తూ ఉంటారు కార్తికేయ. కానీ ప్రస్తుతం బిజీగా లేనట్లు కనిపిస్తోంది.**











నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 11 2025



# ఈ వారం ఓటీటీలో సందడే సందడి..

ఈ వారం ఓటీటీల్లో సినిమాల సందడి ఓ మోస్తరుగానే ఉండనుంది. ఎప్పటిలీఆనే ఈ వీకెండ్ కూడా సుమారు 100 సినిమాలు, సిరీస్‌ల వరకు విడుదలకు సిద్ధమవగా అందులో 99 శాతం ఇతర భాషల కంటెంటు మాత్రమే ఉంగనుంది. స్టెయిట్ తెలుగుకు సంబంధించిన ఒకటి అరా తప్పితే ఎక్కువగా లేవు. హాలీవుడ్ నుంచి వచ్చే చిత్రాల్లో కొన్ని మన తెలుగు లోనూ ఈ వారం డిజిటల్ స్ట్రీమింగ్‌కు రానున్నాయి.

అయితే వీటిలో మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ లు నటించి న భైరవం విడుదల కానుండగా జాకీచాన్ కరాటే కిడ్, బాలీవుడ్ ప్రముఖ సిరీస్ స్పెషల్ ఓపీఎస్ సీజన్2 వంటివి ప్రేక్షకుల ఎదుటకు రానున్నాయి. వీటితో పాటు మలయాళ నుంచి మూన్ వాక్, టొవినో థామస్ నరివెట్ట వంటి చిత్రాలు ఓటీటీలో సందడి చేయనున్నాయి. ఇదిలా ఉంటే రెండు మూడు తెలుగు సినిమాలు ఎలాంటి ప్రకటన లేకుండానే శుక్రవారం సడన్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రానున్నాయి.

సుహాస్, మాళవిక మనోజ్ జంటగా రామ్ గోదల తెరకెక్కిస్తున్న చిత్రం 'ఓ భామ అయ్యో రామా' మిషా నారంగ్ కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. నగర శివార్లలో సామూహిక హత్యలు జరగడం.. పోలీసుల విచారణలో వారంతా రౌడీ షీటర్లని తేలడం.. తదితర ఆసక్తికర సన్నివేశాలతో ప్రచార చిత్రం సాగింది. మరి ఇంతకీ ఆ హత్యల వెనుక ఉన్నది ఎవరు? ఎందుకు చేశారు? తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




గీతానంద్, మిత్రా శర్మ జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'వర్జిన్ బాయ్స్'. శ్రీహాన్, రోనిత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్‌కుమార్, అభిలాష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో కూడిన కథగా దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈమూవీ జులై 11న థియేటర్స్‌లో విడుదల కానుంది.




వయసుతో సంబంధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తుంటాయి సూపర్ హీరోస్ మూవీస్. ఇందులో 'సూపర్‌మ్యాన్' ఫ్రాంఛైజీ ఒకటి. జేమ్స్ గన్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'సూపర్‌మ్యాన్' జులై 11న ఇంగ్లీష్‌తో పాటు, భారతీయ భాషల్లోనూ విడుదల కానుంది. డీసీ యూనివర్స్‌లోని సూపర్‌మ్యాన్ ఫిల్మ్ సిరీస్‌లకు రీబూట్ వెర్షన్‌గా రానున్న తొలి హాలీవుడ్ చిత్రమిది. తన కుటుంబాన్ని అన్వేషిస్తూ.. సూపర్‌మ్యాన్ చేసే జీవన ప్రయాణం చుట్టూ తిరిగే కథనంతో ఈ చిత్రం రానుంది. సూపర్‌మ్యాన్ అలియాస్ క్లార్క్ కెంట్‌గా డేవిడ్ కొరెన్స్‌వెట్ నటించనున్నారు. రెచెల్ బ్రోస్‌నహన్, ఇసబెలా మెర్సిర్, నాథన్ ఫిల్లోన్, ఆంటోనీ కారిగ్ తదితరులు కీలక పాత్రల్లో నటించనున్నారు.




రాజ్‌కుమార్ రావ్ కీలక పాత్రలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'మాలిక్'. పుల్కిత్ దర్శకుడు. మానుషి చిల్లర్ కథానా యిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆద్యంతం ఆసక్తికర యాక్షన్ డ్రామాతో మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషీ ఇందులో ఓ ప్రత్యేక గీతంలో ఆడిపాడింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025


ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, తన డెబ్యూ మూవీ 'జూనియర్' హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్‌లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆకట్టుకున్నాడు. రాధా కృష్ణ దర్శకత్వంలో వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ జూలై 18న విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్లలో డోస్ పెంచారు.

ఒక పాట బిగ్ హిట్ అయి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించినప్పుడు, అది వైరల్ పాట అనే లేబుల్‌ను సంపాదిస్తుంది. కానీ జూనియర్ విషయంలో మాత్రం... ఇక్కడ వైరల్ అవుతోందది పాట మాత్రమే కాదు హీరోయిన్ శ్రీలీ. సెకండ్ సాంగ్ వైరల్ వయ్యారికి  కొత్త ఇమేజ్ ఇచ్చింది శ్రీలీల.

రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మాస్ ఎనర్జీతో నిండిన కంపోజిషన్ ఇచ్చారు. సాంగ్ అదిరిపోయింది. DSP, హరిప్రియ ఇద్దరూ పాడిన స్టైల్ సాంగ్‌ని ఇంకో లెవల్‌కి తీసుకెళ్లింది. లిరిక్ రైటర్ కళ్యాణ్ చక్రవర్తి కూడా సూపర్ మోడర్న్ టచ్ ఇచ్చారు. యూత్‌తో కనెక్ట్ అయ్యేలా సోషల్ మీడియా లాంగ్వేజ్, ట్రెండీ ఫ్రేసెస్ తో హైలైట్..అయింది.






# బర్త్‌డే స్పెషల్



మణిశర్మ ప్రసిద్ధి పొందిన ప్రముఖ తెలుగు, తమిళ సినీ సంగీత దర్శకుడు జూలై 11, 1964న మచిలీపట్నంలో జన్మించాడు. 200కి పైగా సినిమాలకు సంగీత దర్శకత్వం వహించాడు. సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ టాప్ హీరోలలో ఒకరు. ఇప్పుడు రాజమౌళితో చేస్తుండగా, ఈ సినిమాతో మహేష్ బాబు క్రేజ్ ఎల్లలు దాటడం ఖాయంగా కనిపిస్తుంది. ఇక ఒకప్పుడు టాప్ మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు మణిశర్మ. ఎంతో మంది హీరోలకి అద్భుతమైన బాణీలు అందించి సరికొత్త ట్రెండ్ కూడా సృష్టించారు. మహేష్ బాబు కెరీర్ మొదట్లో మంచి మ్యూజిక్‌తో సూపర్ హిట్ సాంగ్స్, అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు మణిశర్మ. ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన సినిమాలన్నీ దాదాపు సూపర్ హిట్స్ అని చెప్పాలి. ఇప్పటికీ ఆ పాటలు ఎక్కడో చోట వినిపిస్తూనే ఉంటాయి.

మురారి, ఒక్కడు, అతడు, అర్జున్, ఖలేజా, పోకిరి.. ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన చిత్రాలు చాలానే ఉన్నాయి. అన్ని పాటలు కూడా ఆల్‌టైమ్ హిట్స్. ఇది బాలేదు అని చెప్పే ప్రసక్తే లేదు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం జూలై 11 2025




## 'కూలీ' నుంచి దహాగా అమీర్‌ఖాన్ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.

మేకర్స్ అమీర్‌ఖాన్ ని దహాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగార్ తాగుతూ అమీర్‌ఖాన్ ఇంటెన్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

డి. సురేష్ బాబు, సునీల్ నారంగ్, దిల్ రాజు యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్‌ను సూచిస్తోంది.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్‌హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు చిత్ర క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరోయిన్ వర్ష బొల్లమ్మ.

– నేను గతంలో ఎస్వీసీ సంస్థలో "జాను" అనే మూవీలో నటించాను. "తమ్ముడు" కోసం పిలవగానే వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్ లో వెంటనే ఓకే అయ్యాను. దర్శకుడు వేణు గారు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. మీకు ఇబ్బంది ఉంటే ఇప్పుడే చెప్పండి అన్నారు. నేను ఛాలెంజింగ్ గా తీసుకుని చేస్తాను అని చెప్పాను. అలా చిత్ర క్యారెక్టర్ కు నేను సెలెక్ట్ అయ్యాను.

– హీరో నితిన్ క్యారెక్టర్ జై కు చిత్ర డ్రైవింగ్ ఫోర్స్ లా ఉంటుంది. జై కు అన్ కండిషనల్ గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. వారి మధ్య ఉన్న రిలేషన్ చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం నేను మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. రియల్ లైఫ్ లో కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఉండేది. అది ఈ సినిమాతో కుదిరింది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడాన్ని ఎంజాయ్ చేశాను. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే అడుగువేసే క్యారెక్టర్ చిత్రది. నా రియల్ లైఫ్ లో నేను అలా కాదు. తమ్ముడు మూవీ టైటిల్ ఈ కథకు యాప్ట్. పవన్ గారి ఒక సూపర్ హిట్ మూవీ ఈ టైటిల్ తో ఉండటం మేము హ్యాపీగా ఫీలయ్యే విషయం. నా క్యారెక్టర్ కు "తమ్ముడు" కథలో మంచి ప్రాధాన్యత ఉంటుంది. బిగిల్ మూవీ తర్వాత ఫిజికల్ గా శ్రమించిన చిత్రమిదే. ఈ చిత్రంలో లయ గారు మరో కీ రోల్ చేస్తున్నారు.



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ‘అఖండ 2: తాండవం’ కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుందని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు.

మేకర్స్ జననిగా హర్షాలీ మల్హోత్రా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. సల్మాన్ ఖాన్ బజరంగీ భాయిజాన్‌లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కనిపించిన హర్షాలీ మల్హోత్రా అఖండ 2తో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఆమె సాంప్రదాయ చీరలో అందమైన చిరునవ్వుతో అద్భుతంగా కనిపిస్తుంది. ఈ చిత్ర టీజర్‌కు నేషనల్ వైడ్ గా ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌లో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని అవతార్ లో కనిపించారు.
టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆది పినిశెట్టి పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపించనున్నారు.
టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సి రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు.తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.
అఖండ 2 దసరా కానుకగా సెప్టెంబర్ 25న భారీ స్థాయిలో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025


# సృష్టి బన్నాటి



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025


'జూనియర్' సినిమా విడుదలకు ముస్తాబవుతోంది. ఈ సినిమాతో ఒకేసారి కన్నడ, తెలుగు, తమిళ ఆడియెన్స్‌ను పలకరించనున్నాడు కిరిటీ. ప్రముఖ రాజకీయ నాయకుడు గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి.

కిరిటీ రెడ్డి పక్కన లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా టీజర్ కు సినీ అభిమానుల నుంచి పాజిటివ్ స్పందన వచ్చింది. లేటెస్ట్ గా జూనియర్ నుంచి రెండో పాట విడుదలైంది. 'వైరల్ వయ్యారి నేనే.. వయసొచ్చిన అణుబాంబును' అంటూ సాగే ఈ సాంగ్ ను 'ఆదిత్య మ్యూజిక్' విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తోంది. శ్రీలీల ఎనర్జిటిక్ స్టెప్పులకు మిలియన్ల కొద్దీ వ్యూస్ వస్తున్నాయి. ఇక శ్రీలల అంతా కాకపోయినా కిరిటీ రెడ్డి కూడా బాగానే స్టెప్పులేశాడని సినీ ఫ్యాన్స్ చెబుతున్నారు. ప్రస్తుతం వైరల్ వయ్యారి పాట అన్ని భాషలలో కలిపి 6 మిలియన్లకు పైగా వ్యూస్ తో దూసుకుపోతోంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర




మెగా డాటర్ నిహారిక కొణిదెల మోడ్రన్ డ్రెస్‌లో అదరగొట్టారు. క్యూట్ లుక్స్‌తో ఆమె తాజాగా ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకొన్నారు. అయితే నటిగా కొనసాగుతూనే ప్రస్తుతం ప్రతిభావంతులైన దర్శకులను, నటీనటులను వెలికి తీసే వినూత్న కార్యక్రమాన్ని భుజానికి ఎత్తుకొన్నది. ఈ క్రమంలో తాజాగా మరో సినిమాను నిర్మాతగా ప్రారంభించారు. ప్రొడ్యూసర్‌గా ఆమె ప్రయాణం గురించిన వివరాల్లోకి వెళితే.. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ స్థాపించి తొలి ప్రయత్నంగా కమిటీ కుర్రాళ్లు అనే సినిమాను నిర్మించారు. నూతన నటీనటులకు, దర్శకులకు అవకాశం కల్పించారు. ఈ సినిమా ద్వారా యధు వంశీని దర్శకుడిగా పరిచయం చేశారు. సందీప్ సరోజ్, పీ సాయకుమార్, గోపరాజు రమణ, యశ్వంత్ పెండ్యాల, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహ్రా లాంటి నటీనటులతో సినిమాను నిర్మించారు. నిహారిక కొణిదెల మీడియం బడ్జెట్‌గా తన తొలి సినిమాను నిర్మించారు. సుమారుగా 10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ చిత్రం 25 కోట్ల రూపాయల షేర్ సంపాదించింది. గతేడాది విడుదలైన సినిమాల్లో భారీ విజయం అందుకొన్న చిత్రంగా ఓ ఘనతను సాధించింది. ఈ సినిమా విజయాన్ని పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ ఖాతాలో వేసుకొన్నది. ఈ విజయం తర్వాత ద్వితీయ విఘ్నాన్ని నిర్మాతగా అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెం.2 గా నిహారిక కొణిదెల నిర్మిస్తున్న చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించనున్నారు. ఈ చిత్రానికి కథను మానస శర్మ అందించగా.. స్క్రీన్ ప్లే, డైలాగ్స్‌ను మానస శర్మ, మహేష్ ఉప్పాల అందించారు. ఈ మూవీకి మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ కూడా కంటెంట్‌కు పెద్ద పీట వేసి.. నిర్మిస్తున్నట్టు తెలుస్తున్నది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో "హరి హర వీరమల్లు", రెబెల్ స్టార్ ప్రభాస్ సరసన "రాజా సాబ్" వంటి క్రేజీ చిత్రాల్లో నటిస్తూ టాలీవుడ్‌లో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా మారింది. తన అందం, నటనతో ప్రేక్షకుల్లో స్పెషల్ క్రేజ్ సంపాదించుకుంటోంది నిధి. అందుకే ఆమె అటెండ్ అయ్యే మూవీ ఈవెంట్స్‌లో ప్రేక్షకులు నిధి అగర్వాల్ పేరుతో స్లోగన్స్ ఇస్తున్నారు.

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన "హరి హర వీరమల్లు" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో నిధి అగర్వాల్ మేనియా స్పష్టంగా కనిపించింది. నిధి అగర్వాల్ వేదిక మీదకు రాగానే ఆడియెన్స్ సందడి చేశారు. "హరి హర వీరమల్లు" చిత్రంలో పంచమి పాత్రలో నిధి అగర్వాల్ ప్రేక్షకుల్ని అలరించనుంది. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ప్రభాస్ తో నిధి చేసిన "రాజా సాబ్" డిసెంబర్ 5న రిలీజ్ కు రెడీ అవుతోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం





అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్ అంటున్నారు అనుపమ పరమేశ్వరన్. అయితే ఆమె న్యాయవాదిగా కోర్టులో నిలుచోలేదు. మరి న్యాయ వ్యవస్థతో అనుపమకి పనేంటి? లేటెస్ట్‌గా రిలీజ్ అయిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళలో అనుపమ మరో స్టెప్ ముందుకేసి నటించారా? మిస్ పరమేశ్వరన్ సంగతులు చూసేద్దాం పదండి..

టిల్లు స్క్వేర్‌తో అనుపమ గ్లామర్ రోల్స్ కి షిఫ్ట్ అయిపోయారనుకునేవారిని కాస్త రిలాక్స్ అవ్వమంటున్నారు ఈ బ్యూటీ. ఒక్కసారి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ టీజర్ చూడమంటున్నారు. ఇందులో ఆమె పెర్ఫార్మెన్స్ గురించి కొందరు మాట్లాడుకుంటుంటే... అనుపమ టాప్‌లెస్‌గా నటించారా? అనేది మరికొందరు అబ్జర్వర్స్ షురూ చేసిన డిస్కషన్. అసలు ఇంతకీ ఏమిటా డిస్కషన్.. ఆ కథేంటో తెలియాలంటే ఖచ్చితంగా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ టీజర్ చూడాల్సిందే మరి. అది చూస్తేనేకాని అసలు విషయం తెలియదు మరి.

www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 11 2025




ఆర్ఎక్స్100(RX100) సినిమాతో తెలుగు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న పాయల్ రాజ్‌పుత్(Payal Rajputh) ఆ సినిమా తర్వాత పలు సినిమాలు చేసింది. ఎన్ని సినిమాలు చేసినా పాయల్‌కు స్టార్‌డమ్ మాత్రం అందని ద్రాక్షలానే మిగిలింది. పాయల్ కేవలం సినిమాల ద్వారా మాత్రమే కాకుండా సోషల్ మీడియా ద్వారా కూడా ఫాలోవర్లకు టచ్‌లో ఉంటుంది. తాజాగా పాయల్ ఇన్‌స్టాలో తన గ్లామర్ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో అమ్మడు బ్లాక్ కలర్ స్లీవ్‌లెస్ జాకెట్, డెనిమ్ షార్ట్‌తో యూత్‌కు పిచ్చెక్కించే లుక్స్‌తో కనిపించింది. పాయల్ గ్లామర్‌కు అందరూ ఫిదా అయి ఆ ఫోటోలను తెగ షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025




ప్రగ్యాజైస్వాల్ ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఈ నడుమ గ్యాప్ ఇవ్వకుండా అందాలను విరివిగా చూపించేస్తోంది ఈ హాట్ బ్యూటీ. తాజాగా మరోసారి రెచ్చిపోయింది. ఇందులో తన ఘాటు వయ్యారాలను చూపించేందుకు ఏకంగా ఈ ముద్దుగుమ్మ. ఈ నడుమ బికినీలు వేసేసి కుర్రాళ్లకు నిద్ర లేకుండా చేస్తోంది.

ఇప్పుడు ఈమెకు పెద్దగా అవకాశాలు రావట్లేదు. అందుకే ఇలా రెచ్చిపోతున్నట్టు తెలుస్తోంది. ఇంతగా అందాలను చూపించినా సరే పెద్దగా అవకాశాలు రావట్లేదు ఈ బ్యూటీకి. అందుకే నిత్యం ట్రిప్పులు వేస్తూ ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేస్తోంది. ఇప్పుడు కూడా ట్రిప్ లో దిగిన ఫొటోలతోనే ఇలా హల్ చల్ చేసేసింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025





సినిమాల్లో వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ నైరా బెనర్జీ తన మార్క్ చూపిస్తోంది. బాలీవుడ్ మొదలు శాండల్‌వుడ్ వరకూ అన్ని చోట్లా ఆమె తన సత్తా చాటుకుంటోంది. నటి నైరా బెనర్జీ... తమిళం, కన్నడం, తెలుగు, హిందీ సినిమాల్లో నటించి ప్రేక్షకుల్ని మెప్పించింది. ప్రస్తుతం ఆమె న్యూ సిరీస్‌పై టాక్ నడుస్తోంది. స్టార్ ఇండియాలో ఎక్స్‌క్యూజ్ మీ మేడమ్‌లో ఆమె మేడమ్ రోల్ పోషిస్తోంది. ఇంతకు ముందు నైరా... సన్నీ లియోన్ చేసిన వన్ నైట్ స్టాండ్, మాలామాల్ వంటి సినిమాల్లో చేసింది. ప్రస్తుతం ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలపై టాక్ నడుస్తోంది. నైరా బెనర్జీ... ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా చేసింది. ఇమ్రాన్ హష్మీ సినిమా అజార్‌లో... టోనీ డిసౌజాకి... ఆమె అసిస్టెంట్‌గా వ్యవహరించింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 11 2025


మత్తెక్కించే అందాలతో మైమరిపిస్తుంది మలయాళీ ముద్దుగుమ్మ సానియా అయ్యప్పన్. గ్లామర్ డోస్ పెంచి హాట్ అందాల ప్రదర్శనతో హీటెక్కిస్తుంది. క్వీన్, లూసిఫర్ చిత్రాల్లో తన నటనకు మంచి గుర్తింపు వచ్చింది.. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

మాలీవుడ్ బ్యూటీ సానియా అయ్యప్పన్ గురించి సోషల్ మీడియా ఫాలో అయ్యేవారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం హాట్ ఫోటోషూట్లతో అమ్మడు మంటలు రేపుతూ ఉంటుంది. ఇక 'క్వీన్', 'లూసిఫర్', 'ద ప్రీస్ట్' సినిమాలతో తెలుగువారికి సుపరిచితమైన ఈ ముద్దుగుమ్మక చాలాసార్లు ట్రోలింగ్‌కి కూడా గురైంది. తాజాగా మరోసారి ఒక ఆకతాయి చేసిన కామెంట్‌ని ధీటైన బదులు చెప్పి అతగాడి నోరు మూయించింది. తాజాగా సానియా ఓపెన్ షవర్ కింద బికినీతో స్నానం చేస్తున్న వీడియోను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. అంతేకాకుండా బాలీవుడ్ మూవీ 'గెహ్రాయియా'లోని ఓ పాటకు డాన్స్ చేస్తూ ఎంజాయ్ చేసింది.

ఇక ఈ వీడియో చూసిన చాలామంది సూపర్.. నేచర్ ని ఎంజాయ్ చేస్తున్నావ్ అంటూ కామెంట్స్ పెట్టగా.. ఒక నెటిజన్ మాత్రం "ఛీఛీ సిగ్గులేదా.. ఇలా స్నానం చేసే వీడియోలను పోస్ట్ చేస్తున్నావ్.. ఇలా చేస్తే ఈవ్ టీజింగ్ కేసులు ఏవిధంగా తగ్గుతాయి" అంటూ కామెంట్ చేశాడు. ఈ కామెంట్ కి నొచ్చుకోకుండా ఈ హాట్ బ్యూటీ ఘాటుగా సమాధానం చెప్పింది. " అస్సలు సిగ్గంటే ఏంటీ" అని బదులు ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా ఖంగుతిన్న నెటిజన్లు రెండు పార్టీలుగా విడిపోయి చర్చ మొదలుపెట్టారు.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 11 2025









నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



జాక్వెలిన్ ఫెర్నాన్‌డిజ్